


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 11-09-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 02 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సాగర్‌కు జలకళ



### భారీగా వచ్చిచేరుతున్న వరదనీరు
### గంటగంటకూ పెరుగుతున్న నీటిమట్టం
### 23 గేట్లను ఎత్తివేసిన అధికారులు
### సాగర్‌కు పర్యాటకుల తాకిడి

నాగార్జునసాగర్ : ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద ప్రవాహంతో నాగార్జున సాగర్‌లో నీటి మట్టం గంట గంటకు పెరుగుతోంది. దీంతో అధికారులు మంగళవారం డ్యామ్ 23 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్‌కు మళ్లీ జలకళ సంతరించుకుంది. ఇటీవలే భారీగా వచ్చిన వరద ప్రవాహంతో మొత్తం 26 గేట్లను ఎత్తిన అధికారులు కొద్ది రోజులకే మూసేశారు. తాజాగా మరోసారి ఎగువన శ్రీశైలం డ్యాం నుంచి వస్తున్న వరదతో సాగర్‌లో గంట గంటకు నీటి మట్టం పెరుగుతోంది. దీంతో మంగళవారం అధికారులు సాగర్ డ్యామ్ 23 గేట్లను తెరిచారు. క్రస్ట్ గేట్లను 10 మీటర్ల మేర ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 3 లక్షల 77వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీంతో సుమారు 2 లక్షల 94వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.70 అడుగులకు చేరుకుంది. మొత్తం 312 టీఎంసీల నీటి సామర్థ్యం ఉన్న నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 310 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ గేట్లు ఎత్తగానే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని అధికారులు ప్రకటించారు. తరువాయి 2లో..

### 11న ఏపిఆర్‌సెట్
# నోటిఫికేషన్ విడుదల

- 16 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- నవంబరు 8 నుంచి 12వరకు పరీక్షల నిర్వహణ
- సమాచారం కోసం www.andhrauniversity.edu.in, www.sche.ap.gov.in/rcet
- వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వకళాపరిషత్ : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఎంఫిఎల్, పిహెచ్‌డి ప్రవేశాలకు నిర్వహించే ఏపిఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను ఈ నెల 11వ తేదీన నిర్వహించ నున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 16వ తేదీ నుంచి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలను నవంబరు 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, కడప, తిరుపతితో పాటు హైదరాబాదులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

ఏపి ఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష మొత్తం 68 సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్నామన్నారు. జనరల్, బీసీ అభ్యర్థులు పరీక్ష ఫీజుగా రూ 1300, ఎస్సీ, ఎస్టీ, పిడబయూడి అభ్యర్థులు రూ 900 చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. రెండో సబ్జెక్టుకు అదనంగా రూ 600 చెల్లించాలి.

వ్రాత పరీక్ష 180మార్కులకు, ఇంటర్వ్యూ 20 మార్కులకు జరుగుతుంది. వ్రాత పరీక్షలో పార్ట్ ఏ లో టీచింగ్, రీసెర్చ్ అప్టిట్యూడ్‌కు సంబంధించిన ప్రశ్నలు 90, పార్టు బి లో సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు 90 ఉంటాయి.

వ్రాత పరీక్షలో జనరల్ విభాగాల వారు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, బిసి, పిడబయూడి అభ్యర్థులు 45 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. వ్రాత పరీక్షలో ఎటువంటి నెగిటివ్ మార్కులు ఉండవు.

ఏపిఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష వ్రాయడానికి ఎటువంటి వయోపరిమితి లేదు. పూర్తి సమాచారం కోసం 0891-2730148, 2730147 నంబర్లలో సంప్రదించాలి. తరువాయి 2లో..

# ‘పచ్చ’ నేతల ఆగడాలను అడ్డుకోవాలి

### ఐదేళ్ల బాబు పాలనలో అవినీతి ఎంతో .. చంద్రబాబు తీరుపై అంబటి ఆగ్రహం



గుంటూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై చంద్రబాబు విషప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి అంతానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే గందరగోళం సృష్టించేందుకు బాబు యత్నిస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో చాలా దారుణాలు జరిగాయని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పల్నాడు ప్రశాంతంగా ఉందని తెలిపారు. తన పబ్బం గడుపుకోవడానికి చంద్రబాబు నీచంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకుల అడ్డగోలు ప్రచారాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అందుకే తాము కూడా ‘ఛలో ఆత్మకూరు’కు పిలుపునిచ్చామని అన్నారు. మంగళవారం జరిగిన పల్నాడు ప్రాంత ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న అంబటి మీడియాతో మాట్లాడారు. ‘పచ్చ నేతల ఆగడాలను అడ్డుకోవడానికి మేం కూడా ఆత్మకూరు వెళ్తున్నాం. కోడెల బాధితులు, తరువాయి 2లో..

# హామీ ఇచ్చారంటే అమలుచేసినట్లే

### నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సదస్సులో మంత్రి పేర్ని నాని

విజయవాడ: దివంగత మహానేత వైఎస్సార్ బీసీలకు అండగా నిలిశారని, బీసీలకు నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్యలో కట్టబెట్టారని.. తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని మంత్రి పేర్ని నాని అన్నారు. బీసీల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, చట్ట సభల్లో వారిని తన పక్కన జగన్‌మోహన్‌రెడ్డి కూర్చోబెట్టుకుంటున్నారని తెలిపారు. మంగళవారం జరిగిన నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సదస్సులో మంత్రి కొడాలి నానితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ సమస్యలు పరిష్కరించమంటే నాయీబ్రాహ్మణుల తోకలు కత్తిరిస్తామని చంద్రబాబు బెదిరించారని గుర్తు చేశారు. మత్స్యకారులను బెల్టుతో తోలు ఊడదిస్తానని చంద్రబాబు హెచ్చరించారని తెలిపారు. బీసీలను చంద్రబాబు ఆరోవేలుగా చూస్తే, సీఎం జగన్ మాత్రం బీసీలకు అక్కున చేర్చుకున్నారని చెప్పారు. తరువాయి 2లో..



# పల్నాడులో 144 సెక్షన్ : డీజీపీ



అమరావతి : పల్నాడులో 144, 30 సెక్షన్ విధించామని డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఊరేగింపులు, ధర్నాలు, ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమన్నారు. శాంతి భద్రతల విషయంలో అన్ని వర్గాలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని కోరారు. వినాయక నిమజ్జనం, మొహరం పండుగల నేపథ్యంలో ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తరువాయి 2లో..

# అవినీతిపాలనకు చెక్

### గ్రామీణ వ్యవస్థను పటిష్టం చేయాలి
### మునిసిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం: అవినీతి రహితపాలనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మున్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికి అందరూ సహకరించాలని, తమది స్నేహపూర్వక ప్రభుత్వమని పేర్కొన్నారు. మంగళవారం విజయనగరంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనతో భ్రష్టుపట్టిన వ్యవస్థలను తిరిగి కాపాడాలని వైఎస్ జగన్ కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. చట్టబద్ధంగా, రాజ్యాంగాన్ని అనుసరించి పనిచేస్తున్నామన్నారు. ప్రజల చేత ఏర్పడిన ప్రభుత్వం అందరికి జవాబుదారీగా పనిచేయాలని బొత్స అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉద్యోగులంతా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, ఉద్యోగుల యోగక్షేమాలను ప్రభుత్వం తప్పక చూస్తుందన్నారు. గ్రామీణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. దానిలో భాగంగానే పెద్ద ఎత్తున నియామకాలు జరుగుతున్నాయని వెల్లడించారు. సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తరువాత ఉన్నతాధికారులతో చర్చించి అన్ని వర్గాలవారికి న్యాయం చేస్తామని మంత్రి తెలిపారు. కొందరు ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని.. వీటిని ఎవ్వరూ నమ్మొద్దని కోరారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్నవారిని తొలగిస్తున్నామని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బొత్స మండిపడ్డారు. ఎవ్వరినీ తొలగించే ఆలోచన ప్రభుత్వానికి లేదని.. ఇది ముఖ్యమంత్రి తమందరితో చెప్పిన మాటని మంత్రి స్పష్టం చేశారు.

### ప్రియుడి కోసం..
# భర్త దారుణ హత్య

- ఆత్మహత్యగా చిత్రీకరణ
- వివాహేతర సంబంధమే కారణం
- నిందితుల అరెస్టు
- విశాఖ పోలీస్ కమీషనర్ ఆర్ కె మీనా



విశాఖ క్రైం: ఆర్మీ సిపాయి సతీష్ కుమార్ ఆత్మహత్య కేసును విశాఖ సిటీ పోలీసులు చేధించారు. వివాహేతర సంబంధం నేపథ్యలో హత్య జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో సతీష్ భార్య జ్యోతి, ఆమె ప్రియుడు భరత్ కుమార్, అతని స్నేహితుడు భాస్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

నగరానికి చెందిన సతీష్ సైన్యంలో పనిచేస్తున్నాడు. సతీష్ జమ్మూకశ్మీర్‌లో ఉండగా, భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు విశాఖ సిటీ మద్దిలపాలెంలో ఉంటున్నారు. ఈ క్రమంలో జ్యోతి భరత్ కుమార్ అనే యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. జ్యోతి ప్రవర్తనపై అనుమానం వచ్చి ఆమె అత్త ఓ సారి మందలించింది. కొద్ది రోజుల తర్వాత సతీష్ డ్యూటీకి నెల రోజులు సెలవు పెట్టి ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో జ్యోతి వివాహేతర సంబంధం గురించి తెలుసుకొని ఆమెను నిలదీశాడు. తన వివాహేతర సంబంధం బట్టబయలు కావడంతో భర్తను హతమార్చాలని పన్నాగం పన్నింది జ్యోతి. ప్రియుడు భరత్‌తో కలిసి ప్లాన్ చేసింది. సతీష్ కుమార్ తాగే విస్కీలో నిద్రమాత్రలు గుండ చేసి కలిపి ఇచ్చింది. సతీష్ నిద్రమత్తులోకి జారుకున్న తర్వాత ప్రియుడు భరత్, అతని స్నేహితుడు భాస్కర్‌లకు ఫోన్ చేసి ఇంటికి రప్పించింది. ముగ్గురు కలిసి నిద్ర మత్తులో ఉన్న సతీష్ మెడకి తరువాయి 2లో..



## శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులలో పాల్గొన్నా కేకే రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 33వ వార్డు సాక్షి గణపతి ఆలయం వద్ద జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో అళ్ల శ్రీను,అళ్ల శివ గణేష్,గంగామహేష్,జగదీశ్,మీసాల అప్పారావు,బోర ఈశ్వర రెడ్డి,33 వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**36వ వార్డ్ లో..**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 36వ వార్డు పరమేశ్వరి థియేటర్ వద్ద జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో 36 వార్డు అధ్యక్షులు కె.పి.రత్నాకర్,నమ్మి నాగేశ్వరావు, కె.రమణమ్మ, వెంకటేష్,రాము, 36 వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**39వ వార్డులో**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 39వ వార్డు మాధవధార లో నాంభాళ ఈశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి గారు, ఈ కార్యక్రమంలో 39 వార్డు అధ్యక్షురాలు పి.సునీత,శివాజీ,జగదీష్, మణికంఠ,రాజేష్,శైలేష్,సోని,లక్ష్మీ,మాలతి,వెంకట్,శరత్,రాధ39 వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**37వ వార్డులో**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 37వ వార్డుఅరుంధతి నగర్ లో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ఈ కార్యక్రమంలో కొరిబిల్లి విజయ్,నీలి రవి,వసం తల అప్పారావు,నరసింగరావు,గోవింద్,37వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**34వ వార్డులో**

34 వార్డు రజకుల కోలని లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గుడికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ,సన్నీ,దుర్గ,ప్రభాకర్ రావు,అదిలక్ష్మీ , వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి
### - ఐదుగురు అరెస్ట్

సబ్బవరం : సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని జీవియంసి 57వవార్డు అజనగిరి పరిసరాల్లో పేకాడుతూ ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి నుండి 32,866 రూపాయలు నగదును స్వాధీ నం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక సిఐ చంద్రశేఖర్‌రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలో గల సంగినారపాడు (అజనగిరి) పొలిమేరల్లో పేకాట సాగుతోందన్న సమాచారం మేరకు సిఐ చంద్రశేఖర్‌రావు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాటకు ఉపయోగిస్తున్న పైన తెలిపిన నగదుతో పాటు ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో జనపరెడ్డి నూకరాజు (36) శీరంశెట్టి నాయుడు (34) మాటూరి రాంబాబు (39) శ్రీకాకుళపు సత్తిబాబు (44) శెట్టి సీతారామ్ (38)లు ఉన్నారు. వీరిని అరెస్ట్ చేసి సోమవారం కోర్టులో హాజరుపరిచారు.

## భీమవరం గ్రామంలో పైపులైన్ నిమిత్తం త్రవ్విన గొయ్యి పూడ్చివేత



అనంతగిరి : అనంతగిరి మండలంలోని గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామంలో మంచి నీటి పైపు లైను వేయు నిమిత్తం గొయ్యి త్రవ్వి పూడ్చలేదని గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పేపర్లో వేయడం జరిగింది.

తదుపరి అధికారులు పైపు లైను సరిచేసి త్రాగు నీరు సమస్యను పరి ష్కరించి గొయ్యి పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాదురి రవి, గుమ్మడి కృష్ణ, సీతారామ్, కైలాస్‌రావు, పాంచాలి ఈశ్వర్, రఘు, కాదురి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మానవహారం



కొత్తూరు జంక్షన్ వద్ద మానవహారం చేస్తున్న చోడవరం పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు

చోడవరం : చోడవరం పంచాయతీలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్ల పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలంటూ కొత్తూరు జంక్షన్‌లో మంగళవారం ఉదయం మానవాహారం నిర్వహించారు.

కార్మికుల సమ స్యలపై గత 5 రోజులుగా పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టినా అధికారులు పట్టించుకోకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులంతా కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి వివిధ నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు.

ఏ.ఐ.టి.యు.సి, నాయకులు రెడ్డిపల్లి అప్పల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 35 వార్డులో పర్యటించిన కె.కె.రాజు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 35 వార్డు ధర్మానగర్‌లో మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు జివిఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటన లో స్థానిక ప్రజల ఎదుర్కొంటున్న పలు సమ స్యలు తెలుసుకొన్నారు.

విద్యుత్ లైన్స్, వీధి దీపాలు, మరుగునీరు కాలువలు పూడిక, సిసి రోడ్స్ నిర్మాణం, అంగన్వాడీ భవనాలు మర మ్మతులు సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఈ సమ స్యలు పై స్పందించిన కె.కె.రాజు సంబంధించిన అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిషరిస్తానని హామీ ఇచ్చారు.

అలాగే ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెగ్యు వంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, జాగ్రత్తలు తీసుకోవాలని పర్యటన లో ఉన్న జివిఎంసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 35వార్డు అధ్యక్షులు కటు మూరి సతీష్, సేనాపతి అప్పారావు, వై.సిద్దార్థ రాజు, కె.చిన్నా, బి.గోవింద్, రాఘవులు, జి.కృపా, కనకరాజు, సాయి, రమణ, స్వామి, నూకరాజు, 35 వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## 'పచ్చ' నేతల ఆగడాలను అడ్డుకోవాలి

యరపతినేని బాధితులు, పుల్లారావు బాధితులు, ఆంజనేయులు బాధితులతో కలిసి ఆత్మకూరు వెళతాం. నేడు గుంటూరు వైఎస్సార్‌సీపీ ఆఫీసు నుంచి 'ఛలో ఆత్మకూరు'కు పిలుపునిస్తున్నాం. టీడీపీ శిబిరంలో ఉన్నవారంతా పెయిడ్ ఆర్టిస్టులే. గ్రామాల్లో చిన్నచిన్న గొడవలు జరిగితే మా ప్రమేయం ఉందని చంద్రబాబు ఆరోపించడం దారుణం. గుంటూరు జిల్లాలో చాలా వరకు ఫ్యాక్షన్ తగ్గింది. వాస్తవాలు గ్రహించాలని ప్రజలను కోరుతున్నాం'అన్నారు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎంపీ లావు క ృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు టీడీపీ నేతల తీరుపై మండిపడ్డారు.

ఎంపీ లావు క ృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. 'మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సుభిక్షంగా ఉంది. చంద్రబాబుకు కేవలం 23 సీట్లు వచ్చినా ఇంకా బుద్ధి రాలేదు. మా ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు పాలనలో వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులు చేస్తే అప్పుడు ఏమైంది మీ లా అండ్ ఆర్డర్ అని ప్రశ్నిస్తున్నా. రేపు ఛలో ఆత్మకూరుకు టీడీపీ బాధితులంతా వస్తారు. వారికి చంద్రబాబు సమాధానం చెప్పాలి.'అన్నారు.

ఇక పల్నాడులో చాలా ప్రశాంత వాతావరణం ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఛలో ఆత్మకూరుకు టీడీపీ బాధితులను తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులను వేధించారని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గుర్తు చేశారు. తమకు ఎలాంటి గొడవలు లేవని చంద్రబాబే కావాలనే గొడవలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ఇప్పటికైనా కుటిల రాజకీయాలు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు చల్లగా ఉంటే చంద్రబాబుకు కడుపు మంట అని చురకలంటించారు.

## ప్రియుడి కోసం భర్త దారుణ హత్య

చున్నీ బిగించి హత్య చేశారు. అనంతరం అదే చున్నీతో ఫ్యాన్ ఫ్యాన్‌కి వ్రేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఏమి తెలియనట్లుగా తన భర్త ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులకి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా అసలు విషయం బయటపడింది. జ్యోతీ, భరత్, భాస్కర్‌లను అరెస్ట్ చేసిన సిటీ పోలీసులు మంగళవారం విశాఖ పోలీస్ కమీషనర్ ఆర్ కె మీనా ముందు హాజరు పరిచారు.

## హామీ ఇచ్చారంటే అమలుచేసినట్లే

నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారన్నారు. ఏలూరు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని చెప్పారు.

అండగా ఉంటాం: కొడాలి నాని

షాప్ ఉన్న నాయీబ్రాహ్మణులకు ఏడాదికి రూ.10 వేలు ఇస్తామని పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పదివేలు ప్రకటించారని మంత్రి కొడాలి నాని తెలిపారు. అణగారిన వర్గాలు, పేదల కష్టాలను దగ్గరుండి చూశారు కాబట్టే వారికి నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. నాయీబ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నారని, వారికి ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నాయీబ్రాహ్మణులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసాయిచ్చారు.

జగన్ మాటంటే మాటే: యానాదయ్య

వైఎస్ జగన్ మాట ఇచ్చారంటే మాట తప్పరని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సిద్ధవటం యానాదయ్య అన్నారు. షాప్ ఉన్న ప్రతి నాయీబ్రాహ్మణుడికి ఏడాదికి రూ.10 వేలు ఇస్తామని హామీయిచ్చిన సీఎం వైఎస్ జగన్, అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. బీసీలకు నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం కేటాయిస్తూ చరిత్రాత్మక చట్టం చేశారని పేర్కొన్నారు. గతంలో తమ సమస్యలు చెప్పుకొనేందుకు చంద్రబాబును కలిస్తే నాయీబ్రాహ్మణుల తోక కత్తిరిస్తామని బెదిరించారని.. ఎన్నికల్లో చంద్రబాబు, లోకేశ్‌లకు నాయీబ్రాహ్మణులు తోకలు కట్ చేశారని ఎద్దేవా చేశారు. ఆత్మీయ సదస్సుకు నాయీబ్రాహ్మణులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు.

## 11న ఏపిఆర్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

దరఖాస్తు చేయడానికి, ఇతర సమాచారం కోసం www.andhrauniversity.edu.in,www.sche.ap.gov.in/rcet వెబ్‌సైట్‌లను సంప్రదించాలి. కార్యక్రమంలో ఏపిఆర్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సభ్యులు ఆచార్య జి.ఎం.జె రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో 144 సెక్షన్ : డీజీపీ

పల్నాడులో ఎటువంటి అవాంచనీయ పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ తెలిపారు. కాగా, తమ శ్రేణులపై దాడులు చేస్తున్నారంటూ టీడీపీ, వైఎస్సార్‌సీపీ నేతలు ఒకరి ఒకరు పోటీగా బాధితుల కోసం పల్నాడులో పునరావాస శిబిరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పల్నాడులో ఉద్రిక్తత కొనసాగుతోంది.

ఆత్మకూరులో ప్రశాంత వాతావరణం

గురజాల డీఎస్పీ

ఆత్మకూరులో ప్రశాంత వాతావరణం నెలకొందని గురజాల డీఎస్పీ శ్రీహరి అన్నారు. గతంలో ఒకే కుటుంబానికి చెందిన ఎస్సీల మధ్య గొడవలు జరిగాయని, అవన్ని కుటుంబ వివాదాలే అన్నారు. వాటితో రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పోలీసుల చొరవతో వారంతా కలిసిపోయారని, ఇప్పుడు గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొందని శ్రీహరి తెలిపారు.

ఐజీని కలిసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు

ఛలో ఆత్మకూరు కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు గుంటూరు రేంజ్ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్‌ను కలిశారు. టీడీపీ బాధితులకు న్యాయం చేసేందుకు చేపట్టబోయే ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఐజీని కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు, బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీలు నందిగం సురేష్, లావు శ్రీక ృష్ణ దేవరాయలు, పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం తదితరులు ఉన్నారు.

## సాగర్‌కు జలకళ

మరోవైపు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో మంగళవారం ఉదయం కొద్దిసేపు స్పిల్ వే నుంచి కాకుండా కొన్ని గేట్లపై వరద నీరు ప్రవహించింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే గేట్లను సరిచేశారు. శ్రీశైలం డ్యామ్‌లోని 6 గేట్లను సుమారు 17 మీటర్ల మేర ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ఈ వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే మొత్తం 26 గేట్లు తెరిచే సూచనలు కన్పిస్తున్నాయి. దీంతో రెండు మూడు రోజుల్లో వరుస సెలవులు ఉన్న నేపథ్యంలో పర్యాటకులు సందర్శించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## నవంబరు 7 నుండి శ్రీకాకుళంలో ఆర్మీ రిక్రూట్‌మెంటు ర్యాలీ : జిల్లా కలెక్టర్



శ్రీకాకుళం : శ్రీకాకుళంలో వచ్చే నవంబరు 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్ మెంటు ర్యాలీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. ఆర్మీ రిక్రూట్ మెంటు ర్యాలీపై మంగళ వారం కలెక్టర్ కార్యాలంయలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ నివాస్ వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా నుండి ఆర్మీలో ఎక్కువ మంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఆర్మీ రిక్రూట్ మెంటు ర్యాలీని శ్రీకాకుళంతో సహా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, విజయనగరం, పాండిచ్చేరీ రాష్ట్రంలోని యానాం జిల్లాల అభ్యర్థులకు నిర్వహిస్తున్నారని చెప్పారు. సోల్జర్ (సైనికుడు), (జనరల్ డ్యూటీ), సోల్జర్ (ట్రేడ్స్ మెన్), సోల్జర్ (టెక్నికల్), సోల్జర్ (నర్సింగు అసిస్టెంట్, వెటర్నరీ నర్సింగు అసిస్టెంటు), సోల్జర్ (క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్) పోస్టులను భర్తీ చేస్తారని చెప్పారు. సెప్టెంబరు 8వ తేదీన ప్రకటనను విడుదల చేసారని కలెక్టర్ పేర్కొన్నారు. వెబ్ సైట్ లో వివరాలకు సంప్రదించవచ్చని చెప్పారు. అభ్యర్థులు సెప్టెంబరు 23 నుండి అక్టోబరు 22వ తేదీ వరకు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అడ్మిట్ కార్డులను అక్టోబరు 23 నుండి వెబ్ సైట్ నుండి పొందవచ్చని చెప్పారు. ఆర్మీ రిక్రూట్ మెంటు ర్యాలీ శ్రీకాకుళంలో ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స కళాశాల)లో జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. నియామకం పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, మధ్యదళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, పుకార్లను నమ్మరాదని ఆయన అన్నారు. అభ్యర్థులు కష్టపడి చదవడం, శారీరక ధారుడ్యం ఆధారంగా ఎంపిక జరుగుతుందని గ్రహించాలని అన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ మొబైల్ యాప్‌-ాతీఎఎ ఝుశ్రీశ్రీఱఅస్త్ర మరియు విశాఖపట్నంలోని ఆర్మీ రిక్రూట్ మెంటు కేంద్రం ఫోన్ నంబరు 0891 2754680 ఫోన్ చేసి నియామకానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం మొబైల్ యాప్ లో తెలుగులో లైవ్ చాట్ సౌకర్యం ఉందని అన్నారు. అభ్యర్థులు గూగుల్ ప్లే స్టోర్ నుండి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్మీ రిక్రూట్ మెంటు ర్యాలీ నోటిఫికేషన్ ను విడుదల చేసారు. ఆర్మీ రిక్రూట్ మెంటుకు 50 వేల మంది అభ్యర్థులు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**సకాలంలో దరఖాస్తు చేయండి :** అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేయాలని జిల్లా కలెక్టర్ నివాస్ అభ్యర్థులను కోరారు. ఆర్మీలో చేరడం గొప్ప అవకాశమని ఆయన అన్నారు. మంచి భవితకు పునాది అని అన్నారు. మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో దరఖాస్తు చేయాలని కోరారు. నోటిఫికేషన్ లోని వివరాలు పూర్తిగా అవగాహన చేసుకోవాలని తద్వారా వ్రాత, భౌతిక పరీక్షలలో సులభంగా విజయం సాధించగలరని చెప్పారు.

ఈ మీడియా ప్రనిధుల సమావేశంలో ఆర్మీ రిక్రూట్ మెంటు డైరక్టర్ కల్నల్ భూపేందర్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13, 14, 15 తేదీల్లో ఉచిత ధ్యాన శిక్షణా తరగతులు
### విశాఖ జోనల్ ఆర్డినేటర్ రామారావు



నర్సీపట్నం : నర్సీపట్నం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ ధ్యానం వారి సౌజన్యంతో నర్సీపట్నంలో ఈ నెల 13, 14. 15 తేదీల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు హార్ట్ ఫుల్‌నెస్ విశాఖ జిల్లా జోనల్ కోఆర్డినేటర్ టి.రామారావు తెలిపారు. మంగళవారం నర్సీపట్నంలోని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు నర్సీపట్నం పెద్దచెరువు దగ్గర ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులకు పేద, ధనిక, వయస్సు, లింగ బేధాలు లేకుండా అందరూ హాజరుకావా లన్నారు. ప్రపంచంలో 156 ధ్యాన కేంద్రాలు ఉన్నాయన్నారు. ధ్యానం మానసిక ఆరోగ్యానికి తొలి మెట్టు అని, ధ్యానంతో రక్త శుద్ధి జరిగి ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా మీ ప్రవర్తనలో మార్పు వస్తుందని ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కావున నర్సీపట్నం మున్సిపాలిటీ పరిసర ప్రాంత ప్రజలందరూ ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో నర్సీపట్నం సెంటర్ కోఆర్డినేటర్ వి.లక్ష్మయ్య, అనకాపల్లి సెంటర్ కోఆర్డినేటర్ మంగయ్య, శ్రీరామ కవచం పార్థసారధి, ఆధ్యాత్మిక జీవరక్ష ఆశ్రమం సంపతిపురం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌లు కన్నయ్యశెట్టి, తారకేశ్వరరావు, సత్యనారాయణ, రిటైర్డ్ ఎంఇఒ నాగేశ్వరరావు, అప్పలనాయుడు, పాలుపర్తి వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రసాయనాలతో కాలుష్యం

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పు డు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.



విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 15, 31, 44వ వార్డు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వ వార్డు నాగేంద్ర, 30వ వార్డు అధ్యక్షులు సత్యనారాయణ, లక్ష్మి శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ గౌతమి గోదావరి పరవళ్లు

యానాం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద నీరు చేరుకోవడంతో వృద్ధ గౌతమి గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ గాంధీ బీచ్ మార్గంలోని పూర్తిగా వరద నీరు చేరింది. జిఎంసి బాలయోగి కోలనీ, ఓల్డ్ రాజీవ్ నగర్, తదితర ప్రాంతాల్లో వరద మరింత పెరిగే అవకాశం ఉందని పరిపాలన అధికారి శివరాజ్ మీనా అన్నారు . సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నమయ్యారు.

# సేవాభావంతో పనిచేయాలి

**- గ్రామ వాలెంటీర్లకు మంత్రి ముత్తింశెట్టి హితవు - జనసంద్రమైన దేవరాపల్లి**



దేవరాపల్లి : నిజాయితీగా గ్రామ వాలంటీర్లు సేవాభావంతో పనిచేసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హితవుపలికారు. మండల కేంద్రం దేవరాపల్లిలో మంగళవారం మాడుగల నియోజకవర్గంలోని నాలుగు మండలాల గ్రామ వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.కులమతాలకు అతీతంగా అవినీతి రహిత పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషికి వాలెంటీర్ల తోడ్పాలని కోరారు. అవినీతికి పాల్పడకుండా గ్రామ వాలంటరీ పనిచేసి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు .నియోజకవర్గం పరిధిలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రైవాడ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి పర్యాటక శాఖ మంత్రి రూ.25లక్షల రూపాయలు అలాగే అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి. సత్యవతి ,ఎంపీ నిధుల నుంచి రూ15 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు.దీంతో పాటు నియోజకవర్గం పరిధిలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు ను బాగు చేస్తామన్నారు దేవరాపల్లి కొత్తవలస రోడ్డు విస్తరణ పనులకు రూ .15కోట్ల20 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే టెండర్లు నిలిపేస్తామన్నారు అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి. సత్యవతి మాట్లాడుతూ,సిఎం జగన్మోహన్ రెడ్డి వంద రోజుల నిన్నూ తన శైలితో పాలన అందజేస్తున్నారు.కేవలం మూడు నెలల్లో ప్రభుత్వం ఏర్పడి 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందన్నారు. యువ నాయకత్వంలో ప్రజల వద్దకి పథకాలు సౌలభ్యం పొందేలా వాలంటీర్ల సేవలు చేసే భాగ్యం కలుగుతుందన్నారు .ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ,ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తూచా పాటించి వాటి అమలుకు కృషి చేస్తున్నామన్నారు నవరత్నాలు పేద ప్రజలకు అందడం తో పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు. చిన్నవయసు సీఎం జగన్ లక్ష్యంఅన్నారు.దేవరాపల్లి డిగ్రీ కళాశాల మంజూరుకు తనవంతు కృషి కృషిచేస్తున్నామన్నారు నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ,ఎంపీ సత్యవతి సహాయ సహకారాలు అందించాలన్నారు వంద రోజుల పాలన పూర్తి చేసిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.మంత్రిని ,ఎంపిని, ఎమ్మెల్యేను, వైఎస్సార్సీపీ నాయకులు గ్రామ వాలంటీర్లు ఘనంగా సన్మానించారు అంతకు ముందు స్థానిక జూనియర్ కళాశాల వద్ద మంత్రికి భారీ స్వాగతం పలికి ఊరేగింపుగా సభా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చారు.ఈ కోలాహలంలో దేవరాపల్లి జనసంద్రంగా మారింది దేవరాపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అనంత స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళిని అర్పించారు.మంత్రి సమక్షంలో వేచలం గ్రామానికి చెందిన 200మంది టిడిపి కార్యకర్తలు వైఎస్ఆర్సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు,కర్రి సత్యం ,బూరె బాబూరావు,అవుగడ్డ రామ్మూర్తినాయుడు,ఎర్ర అప్పారావు, రెడ్డి జగన్మోహన్ రెడ్డి అనురాధ శరగడం చినఅప్పల నాయుడు, పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు లేని మేజర్ పంచాయతీ



అరకులోయ : పెదలబుడు పంచాయతీ సి.కాలనీ వీధిలో డ్రైనేజీ, సిమెంటు రోడ్లు లేక నిత్యం కురుస్తున్న బారి వర్షాల వలన నీరు తమ,తమ ఇల్ల ముందు నీరు నిల్వ ఉండిపోయి, దోమలు, కీటకాలు పెరిగి అనేక రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు అంటున్నారు.కాలనీవాసులు తమ వీధిలో సిమెంటు రోడ్డు వేయ్యించాలని వై.సి.పీ నాయకులు త్రినాద్ సంబందిత గ్రామ వాలంటీర్ కు వినతి పత్రం ఇచ్చారు.

## ఎలుగుబంటి దాడిలో గిరిజన మహిళాకు తీవ్ర గాయలు......



అరకులోయ : పద్మపురం పంచాయతీ గుమ్మగుడ గ్రామానికి చెందిన జన్ని.ముక్త మంగళవారం ఉదయం ఎలుగుబంటి దాడిలో తీవ్ర గాయ పడింది.సుంకరమెట్ట సూకురు గ్రామంలో ఉన్న బంధువులను కలిసేందుకు వెళ్ళిన జన్ని.ముక్త కాలకృత్యాలు కొరకు బయటికి వెళ్ళిన సమయంలో ఎలుగుబంటి అడవి తుప్పల్లో దాక్కొని ఉండి ఒకేసారి ముక్త మీద విరుచుకు పడి మొహం మీద చర్మం ఉండిపోయేటట్లుగా తీవ్రంగా డాడి చేసింది.ఈ విషయం తెలుసుకున్న బంధువులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆమెను వైద్యం అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రదమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కె.జి.ఎచ్ కి తరలించారు.

# మీటర్ రీడర్లకు జీతాల్లో కోత విధించొద్దు

**- సిఐటియు నగర అధ్యక్షులు కుమార్ డిమాండ్**



విశాఖపట్నం : ఎపిఇపిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు జీతాల్లో కోత విధించడాన్ని నిరశిస్తూ ఈ రోజు సూపరింటెండె ఇంజినీర్ (ఆపరేషన్స్) టి.వి.సూర్యప్రకాష్ మీటర్ల రీడర్ల యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఆగష్టు నెలలో మీటర్ రీడర్లకు 600 రూ.ల నుండి 1000 రూ.ల వరకు జీతంలో కోత విధించారు. అధికారుల అదేశాల మేరకే ఈ రకంగా చేసామని కాంట్రాక్టర్ చెపుతున్నారు. మీటర్ రీడర్లు రోజుకు 10 నుండి 12 గంటల పాటు పనిచేస్తున్నారు. వీరికిచ్చే జీతాలు మాత్రం వీసురేటు పద్ధతిలో బిల్లుకు 2. 50రూలు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం వచ్చే ఆదాయాలే కుటుంబపోషణకు సరిపోవడం లేదని మళ్ళీ వాటిలో కోత విధిస్తే ఏరకంగా బ్రతకాలని నిలదీసారు. ఎపిఇపిడిసిఎల్ వారు పాత మీటరును తీసివేసి దాని స్థానంలో (ఐఆరోపోర్టు) కొత్తది బిగిస్తున్నారు. వాటిలో ఎక్కువగా హెూలీ, మోనటెల్, హెచ్ఇ మొదలగు కంపెనీల మీటర్లు స్కానింగ్ (ఐఆర్ పోర్టు) అవ్వడం లేదు. ఈ విషయం సంబంధిత ఎఈ, ఎడిఈ, ఇతర అధికారులకు తెలియజేస్తున్నాం. వాటిని సరిచేస్తామని చెప్పి ఇంతవరకు మార్పులు చేయటం లేదు. దీనివలన కొన్ని మీటర్లు స్కానింగ్ అవ్వక బిల్లులు ఇవ్వడం సాధ్యం కావటం లేదు. యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మా జీతాల్లో కోతలు విధించడం సరైనది కాదు. మీటరు రీడర్లందరికీ కోత విధించి జీతాలను వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేసారు.

ఎస్ఇ గారిని కలిసినవారిలో ఎపిఇపిడిసిఎల్ డిస్కాం అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రామకృష్ణ, కె.ఎస్. డి. శివారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.బి.రాజు, వి.శ్రీనివాసరావు, సతీష్, ఎం.సుభాన్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోది 100 రోజుల విజయాలపై మురళీధర్ రావుకు సన్మానం



విశాఖపట్నం : ప్రధానిగా రెండో దఫా పదవిని చేపట్టి వంద రోజుల్లో ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న మోది సర్కారును అభినందిస్తూ భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర రావును సామాజికవేత్త, భాజపా నాయకులు సన్ మూర్తి ఆధ్వర్యంలో బిజెపి నగర కార్యాలయంలో సత్కరించారు. విశాఖ వచ్చిన ఆయనను పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, సన్ మూర్తి, నగర అధ్యక్షుడు నాగేంద్ర దుశ్శాలువ, మెమెంటోతో అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ విజయాల్లో ప్రధానంగా కశ్మీర్‌లో ప్రజలకు రేజర్వేషన్లు వర్తించే రీతిలో వారి హక్కులను పరిరక్షించడంలో ఆర్టికల్ 370పై తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు సహ ఆర్టీఐ చట్టం సవరణతో పాటు ఆర్థిక సంస్కరణలలో భాగంగా పార్లమెంట్ సమావేశాల్లో అనేక కీలక నిర్ణయాలు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిలిటరీ శ్రీనివాస్, పివి నారాయణ రావు, కాసి రాజు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కె వి రమణ తదితరులు పాల్గొన్నారు.

**47వవార్డు ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలో**

# ఘనంగా అన్నసమారాధన



సింధియా: జీవీయంసీ 47వ వార్డు ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ మజీద్ ఏరియాలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి పూజా మహోత్సవాల సంధర్భంగా లైక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజికవేత్త, పివియస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పి.వి.సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గివుండాలని, ఆలాగే సామాజిక బాధ్యత కల్గివుండాలని అన్నారు. ముఖ్యంగా యువత పెడదారిని పడకుండా దైవచింతనతో మెలగాలని కోరారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, వాటి విలువలను భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేత రాయపు రెడ్డి అనీల్‌కుమార్, నిర్వాహకులు, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమే బంగారు భవిష్యత్‌కు పునాది

- విద్యార్థి దశను మించింది లేదు
- సింహాచలంలో హైస్కూల్ విద్యార్థుల ఆత్మీయ కలయిక



విశాఖపట్నం : సమాజ ప్రగతిలో స్నేహబంధం కీలకపాత్ర పోషిస్తుందని, కాబట్టి విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ ఉన్నతమైన ఆలోచనలు, ఆశయలతో ముందుకు సాగాలని సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఇక్కడ కర్రి అప్పలస్వామి కళ్యాణమండపంలో గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ 1987-88 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సింహాచలం ఇ.ఓ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్యార్థిదశే కీలకమన్నారు. బాల్యం నుంచే బంగారుభవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. బాల్యానికి, స్నేహానికి గౌరవమిస్తూనే పరస్పరం ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు. తాను కూడా విద్యార్థి దశలో జీవితాన్నే అమితంగా ఇష్టపడతానన్నారు.

కార్యక్రమంలో పూర్వవిద్యార్థి, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమతో పాటు చదువుకున్న 300 మంది విద్యార్థులు సమాజ ప్రగతితో భాగస్వామ్యులు కావాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ముందు తమతో చదువుకున్న పేద విద్యార్థులను ఆదుకొని ఆ తరువాత తాము చదువుకున్న హైస్కూల్‌తో పాటు ఉపాధ్యాయులు, ఇతర బయట వ్యక్తులకు తమవంతు సేవలు అందిస్తామన్నారు. ఇ.ఓ. వెంకటేశ్వరరావును సత్కరించి విద్యార్థులంతా మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్, జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి నక్కాన చంద్రశేఖర్, 72వ వార్డు వైయస్ఆర్ సిపి వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, కర్రి సత్తిబాబు, అడవివరం కోఅపరేటివ్ సొసైటీ ఛైర్మన్ కర్రి స్వామి, స్థానిక నాయకులు గంట్ల కిరణ్‌బాబు, ఇతరత్రా స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 18 వేలు అమలు చేయాలి




అచ్యుతాపురం : కార్మికులకు కనీస వేతనం 18 వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు . మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం కైట్స్ స్కూలులో సిఐటియు ఆద్వర్యంలో బీశెట్టి జయ అద్యక్షతన జరిగిన మహాసభలో పాల్గొని ఆయన మాట్లా డారు .మన పాలకులు కార్మికులకు ఉండే చట్టాలను తీసివేయడం అన్యాయమన్నారు . సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు రొంగలి రాము మాట్లాడుతూ సెజ్ లో గల పరిశ్రమలలో స్థానికులకు ఉపాది కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు ,జి దేముడునాయుడు , అంగన్ వాడి కార్యకర్తలు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

రూ.25 Dis. Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన వ్యక్తులకు AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19.
పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
(with A/c Pay) చేయబడును.
JK
Govt. Reg. No. 136/2009
96665 47338

## ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా లక్ష్మణరెడ్డి నియామకం పట్ల హర్షం

అన్నవరం : తూ.గో.జిల్లాఆంధ్రప్రదేశ్‌కు లోకాయుక్తగా రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ లక్ష్మణరెడ్డి ని నియమించడంపై ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం (ఎపిసియల్‌ఏ) తరుపున ప్రముఖ న్యాయవాది ఆకాశపు.మల్లేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అయితే గత కొంత కాలంగా మానవ హక్కుల కమిషన్ మరియు లోకాయుక్త ఏర్పాటు చేయాలని ఏపిసియల్‌ఏ ఉద్యమం చేస్తున్న విషయం తెలిసిందే అయితే వెంటనే మానవ హక్కుల కమీషన్ కూడా ఏర్పాటు చేయాలని ఏపిసియల్ ఏ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

## సూర్యానగర్‌లో గణేష్‌నకు ప్రత్యేక పూజలు



సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీలోని గొర్లివానిపాలెం శివారు సూర్య నగర్ కోలనీలోని మంగళవారం వరసిద్ధి వినాయ కుని నవరాత్రు లను పురస్కరించుకుని వినాయ కునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం కీ,,శే. బాదిరెడ్డి రాము జ్ఞాపకార్థం రాము సేవాసమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహి ళలు అత్యధికంగా పాల్గొని రంగ వల్లులు వేశారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బాదిరెడ్డి రాము సోదరుడు సూర్య మెడికల్ షాప్ అధినేత బాదిరెడ్డి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి 1,500, రెండవ బహుమతి 1,000, మూడవ బహుమతి 700 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా బాదిరెడ్డి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుంటే తద్వారా మనస్సు ప్రశాంతత కల్గుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శ్రీను, రామకృష్ణ, కృష్ణ, అంజి, శివ, రమేష్, లోవరాజు, అనకాపల్లి పైడిలింగం పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బూరుగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పావన లలిత అన్నారు. మంగళవారం బూరుగుపాలెం పిహెచ్‌సి ఆధ్వ ర్యంలో మండలంలోని వజ్రగడ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లలిత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. అసలే వర్షాకాలం కావడంతో వ్యాధులు విజృంభించే ప్రమా దం ఉందన్నారు. చిన్నపాటి అనారోగ్యం చేసినా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాలనీలో అన్నసమారాధన కార్యక్రమం

నాతవరం: వినాయక చవితి నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం నాతవరంలో వైయస్సార్ కాలనీ, కొత్తవీది, గంగాలమ్మ గుడి దగ్గర భారీ అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలు, పాటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు గ్రామ పెద్దలు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి నాయకులు పైల రోజురాజు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, వైసిపి మాజీ మండల యూత్ అధ్యక్షుడు పోలుపర్తి శ్రీనివాసరావు, 10వ వార్డు మెంబర్ శెట్టి నారాయణమూర్తి, రాజు, నాగు, రాముడు, మల్లిబాబు, మణికంత, దత్త, సతీష్, పాల్గొన్నారు.

# చోడవరంలో భారీ అన్న సమారాధనలు



చోడవరం : గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా చోడవరం పట్టణంతో పాటు మండ లంలోని పలు గ్రామా లలో మంగళవారం భారీ అన్నసమా రాధనలు ఘనంగా నిర్వహిం చారు. గజపతినగరం గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారికి విశేష పూజలు నిర్వ హించి మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్‌పీటీసి సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరి బాబు, మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రాము నాయుడు, మళ్ళ శ్రీనివాసరావు, కనిశెట్టి నాగరాజు, గ్రామ పెద్దలు, స్థానిక యువత అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే జుత్తాడ, అంభేరుపురం కోలనీలో గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న విశాఖ నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



**ఆరిలోవ 2వవార్డు సుందరయ్యనగర్‌లో నిలిపిన శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవం సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగినది. ముఖ్య అతిథిగా నగర వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరైనారు. సుమారు 2500 మంది భక్తులు పాల్గొన్నారు.**

మద్దిలపాలెం : 16వ వార్డ్ లో పిఠాపురం కాలనీ రజకవీధి లో వినాయక మహోత్సవం లో భాగంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు పీతల గోవింద్, బీసీ సెల్ అధ్యక్షుడు పైడి శ్రీనివాస్, SC సెల్ అధ్యక్షుడు ఈశ్వర రావు, రామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

19వ వార్డు రాంనగర్, నెహ్రూనగర్ కల్చరల్ అసోసియాషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక మహోత్సవాలు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా, వంశీకృష్ణ శ్రీనివాస్ విచ్చేసి భక్తులకు ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దల్లి రామకృష్ణ రెడ్డి, నక్కిళ్ళ త్రినాథ్, పల్లా దుర్గా రావు, సుజాత, విగ్నేశ్వరావు, సత్య, వంకర అర్జున్, నమ్మి మురళి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాలు సంధర్భంగా, సుంద రయ్య నగర్ కాలనీ సంగం వారి అధ్వర్యంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

ఇందులో ఆ గ్రామ సంగం ప్రెసి డెంట్ సోమిరెడ్డి మరియు సత్తి మందా రెడ్డి, చొక్కర శేఖర్, సత్య నారాయణ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ సన్నిధిలో అన్న సమారాధనలు



సబ్బవరం : మండలంలోని గణేష్ నవ రాత్రులను పురస్క రించుకుని మంగళవారం, అంతకాపల్లి గ్రామం సబ్బవరం కొమటి వీధిలోని గణేష్ మంది రాలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో అన్న సమా రాధనలు నిర్వహించారు. గణేష్ నవ రాత్రిలో భాగంగా సబ్బవరం పంచాయితీలోని కొమట వీధిలోని గణేష్ వద్ద శ్రీ వాసవీ కన్యకా పర మేశ్వరి వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది. అలాగే అంతకాపల్లి పంచాయితీలోని శ్రీ కోదండ సీతారాముల ఆలయం ఆవరణలో గణేష్ మద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1000 మందిరి అన్నసమారాధన జరిగింది. మండల టిడిపి పార్టీ అధ్యక్షలు మిడతాడ మహలక్ష్మినాయుడు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించు కున్నారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షులు బొకం సూర్యనారాయణ, బొకం జోగినాయుడు, కొల్లి సూర్యనారాయణ, కొల్లి రామకృష్ణ, గొర్లి రామునాయుడు, గొర్లి పైడినాయుడు, బొకం శ్రీను, వెన్నల స్వామి, బొకం నాగేశ్వరరావు, లగుడు మహేశ్వర రావు, గొర్లె సన్యాశినాయుడు, వనం సూర్యనారాయణ, ఎమ్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఋణాలు సకాలంలో చెల్లించండి
## అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి



**లబ్ధిదారులతో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు**

అనంతగిరి : మండలంలోని కొత్తూరు పంచాయతీ కృష్ణాపురం, వలింగపురం, గ్రామాలలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కాశీపట్నంశాఖ ఆధ్వర్యంలో రుణ సమాధాన్ కార్యక్రమం నిర్వహించారు.రైతులు సకాలంలో వ్యవసాయ రుణాలు చెల్లించి అధిక వడ్డీ నుండి విముక్తి పొందాలని బ్రాంచి మేనేజర్ అనిల్ తెలిపారు. ప్రతీ రైతు తమ వ్యవసాయ రుణం వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,అలాగే తమయొక్క లోను ను రెన్యూవల్ చేసుకోవాలని ఫీల్డు అఫీసర్ సురేష్ తెలిపారు. ఎప్పటికప్పుడు బ్యాంక్ కు వచ్చి వివరాలు తెలుసుకోవడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని.బ్యాంకుకు రాకుండా ఉండ పోవడం వల్ల లోను వివరాలు తెలుసుకోక పోవడంతో అవి మొండి బకా యిలు గా తయారు అవుతున్నాయని.ఎన్ పి ఏ మేనేజరు కె.సురేష్ అన్నారు. ప్రతీ ఒక్కరూ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సోషల్ సెక్యూ రిటీ స్కీం లాల్లో చేరాలని ఫైనాన్స్ మేనేజర్ బ్రహ్మానందం తెలిపారు. బ్యాంకు ను సద్విని యోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు బ్యాంకు సిబ్బంది కృష్ణ, గురు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



రావులపాలెం : హిందూస్థాన్ పెట్రోలియమ్ గ్యాస్ లారీలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకున్నట్లు ఎస్సై పి. బుజ్జిబాబు తెలిపారు. నాయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారు ఝామున ఈతకోట టోల్‌ప్లాజా సమీపంలో బెంగళూరు నుండి విశాఖపట్నం వెళుతున్న ఎమ్‌హెచ్46 బిబి 9854 నెంబరు గల హిందూస్థాన్ పెట్రోలియమ్ గ్యాస్ లారీలో షార్ట్ షర్క్యూట్ ఏర్పడి ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో టోల్‌ప్లాజా సిబ్బంది ఒకింత భయాందోళనకు గురై పోలీస్ స్టేషన్‌కు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారని హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ అధికారి నాగభూషణం తన సిబ్బందితో మంటలను అదుపుచేయడంతో లారీ చక్రాలు, లారీ ముందుభాగం పూర్తిగా కాలిపోయి పెను ప్రమాదం తప్పిందని, సంఘటనలో ఏవిధమైన ప్రాణనష్టం వాటిల్లలేదని ఎస్సై బుజ్జిబాబు తెలిపారు.

## జ్యూట్‌మిల్ కార్మికులు డిపార్ట్మెంట్‌లు వారీగా అప్లికేషన్స్ అందజేయాలి



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్‌మిల్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు యజ మాని కార్మికు లకు బకాయి ఉన్న బోనస్ కార్య క్రమం బుధవారం మొదలు పెట్టారు. ముందుగా డిపార్ట్మెంట్ లు వారి గా అప్లికేషన్స్ ఇచ్చి కార్మికుడు పాత జీతం టికెట్, బ్యాంక్ పాస్ బుక్ జెరాక్స్, పాస్ ఫోటో, జతపరిచి ఇవ్వాలని కోరారు. ఒక వేళ జీతం టికెట్ లేని యెడల ఐఎస్ఐ కార్డ్ స్టోర్ రేషన్ కార్డు, ఏదో ఒక ప్రూఫ్ ఇమ్మని కోరారు. మరొక నాలుగు, అయిదు రోజులు వరకు ఈ అప్లికేషన్స్ తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు కార్మిక సంఘాలు నాయ కులు జీరు. వెంకటరెడ్డి, చిల్ల వెంకట రమణారెడ్డి, మునకాల ఆదినారాయణ, గిడిజాల రమణ, కొండపు ఈశ్వర రావు,అల్లు బాబురావు, సాడి అచ్చారావు, మద్దిల దేవుళ్ళు, తదితర నాయ కులు, కార్మికులు పాల్గొన్నారు.

## బలిరెడ్డిపాలెంలో పారిశుధ్యం మెరుగు

కోటవురట్ల : రామచంద్రపాలెం శివారు బలిరెడ్డిపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డుపై చెత్త పేరుకుపోవడంతో అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించారు. దోమలు వ్యాప్తి చెంది రోగాలకు గురయ్యేవారు. దోమలు వ్యాప్తి చెంది రోగాలకు గురయ్యేవారు. గ్రామస్థులు పడుతుండటంతో అధికారులు స్పందించి చెత్తను తొలగించడమే కాకుండా రామచంద్రపాలేంకి చెందిన చెత్తను ఆ ప్రదేశంలో వేయకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు పంచాయతీ సిబ్బంది ప్రత్యేక పారిశుద్య పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అధిక ధరకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

యలమంచిలి రూరల్ : నిర్ణయించిన ధరకే ఎరువులను విక్రయించాలని లేనిపక్షంలో ఆయా డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకురాలు జి.మాణిక్యాంబిక హెచ్చరిం చారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తప్పవన్నారు. అలాగే రైతులకు ఎరువులు అమ్మే సమయంలో ఆధార్ అనుసంధానంతో ఈ పాస్ యంత్రాల ద్వారా అమ్మకాలు నిర్వహించి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు.

## పౌష్టికాహారంపై అవగాహన సదస్సు
### ముఖ్య అతిథి శివగాయత్రి

యానాం: సాంఘిక సంక్షేమ శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

స్థానిక వెంకట నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి యానాం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివగాయత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మహిళలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.

ప్రస్తుత సమాజంలో రసాయనాలతో కూడిన టువంటి ఆహార ధాన్యాలు ఉండటం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు.

సేంద్రియ ఎరువుల ద్వారా తయారుచేసిన పంటలను తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఆర్గనైజర్ చింతా రామజోగి తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ విఘ్నేశ్వరుని, గౌరీశ్వరస్వామి ఆశీస్సులతో కళాకారునిగా మరింత రాణిస్తున్నా

**- వృద్ధ కళాకారులకు చేయూతనిచ్చి, కొత్తతరానికి మరుగునపడిన కళలను అందించడమే లక్ష్యం**

**- ప్రముఖ సినీ, మిమిక్రీ కళాకారుడు, జబర్దస్త్ ఫేమ్ - శాంతి కుమార్**

చోడవరం : కళాకారునిగా దేశ విదేశాలలో సుమారు 5 వేలకుపైగా ప్రదర్శనలిస్తూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందగలిగానంటే దానికి చోడవరం పట్టణంలో స్వయం భువునిగా వెలసిన విఘ్నేశ్వరస్వామి, గౌరీశ్వరస్వామి ఆశీస్సు లేనని ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, సినీ ఆర్టిస్ట్, జబర్దస్త్ ఫేమ్ శాంతి కుమార్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరంకు తన ప్రదర్శనతో అలరించేందుకు వచ్చిన శాంతి కుమార్‌ను విజయ భాను విలేఖరితో మంగళవారం ముచ్చటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారునిగా ఉన్న తన తండ్రి తుర్లపాటి బాబ్జి ప్రేరణతో కళారంగంలో ఓనమాలు నేర్చుకున్నా నన్నారు. కూచిపూడి, కర్ణాటక సంగీతం, నటన, కర్రసాము, డప్పు వాయిద్యం, మిమిక్రీ ఇలా విభిన్న కళలలో రాణించడంతో పాటు టీవి. ప్రేక్షకులను అలరిం చేందుకు జబర్దస్త్, ఎక్స్ట్రా జబర్దస్త్, పటాస్ షోలలో తన నటన ప్రావీణ్యంతో ఆకట్టుకుంటూ స్వరమాంత్రికుడు,



చోడవరంలో విజయభాను విలేఖరితో మాట్లాడుతున్న ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శాంతి కుమార్

అనుకరణ శేఖర్, మిమిక్రీ సామ్రాట్,కొత్తగా నెల్లూరులో ధ్వని అనుకరణ సామ్రాట్‌గా ఇటీవలే బిరుదును పొందారు. ప్రస్తుతం ఇలా మొదలైంది,24 కిసెస్, నేస్తం, సినిమాల లోను వెండి తెరపై కనిపిస్తూ అలరించడం ఆనందంగా ఉంద న్నారు. కళా ప్రపంచంలోకి డుగుపెట్టి 26 ఏళ్ళ పూర్తిచేసుకున్న సందర్భంగా భవిష్యత్తులో మరుగున పడుతున్న కళలను భావితరాలకు అందేలా చూడటంతో పాటు, వృద్ధ కళాకారులకు ఆశరాగా ఉండి వారికి చేదోడువాదోడుగా ఉండాలనేదే తన లక్ష్యమని, దానికి ప్రేక్షకుల సహాయసహకారాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. శివరాత్రి, గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రతి ఏడాది తనప్రదర్శనను ఆదరిస్తున్న ప్రేక్షకులకు తనకు అవకాశం కల్పిస్తున్న కమిటీ వారికి, చోడవరం ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట స్థానిక వాసవి క్లబ్ సభ్యులు ఎస్.వి.మధు తదితరులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగానున్న పెదబిడ్డ రోడ్డు

**- వాహనచోదకులకు తప్పని నరకం - నత్తనడకన సాగుతున్న రోడ్డునిర్మాణం**

**-త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్**



అనంతగిరి : అనంతగిరి మండలంలో పెద బిడ్డ గ్రామపంచాయితి పరిధిలోగల బొడ్డగెడ్డ జంక్షన్ నుండి వయా చెరుకుమడత,పెడబిడ్డ పంచాయతీ రోడ్డు నరకప్రాయంగా ఉందని ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటేనే నరకవేతన పడుతున్నామని స్థానికులు వాప్పావుచున్నారు. రోడ్డుకి అనుకోని సుమారుగా 30 గ్రామాలు న్నాయని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రోగులకు వాహనాల మీద చికిత్సానిమిత్తం ఆసుపత్రిలో తీసుకెళ్లటము జరుగుతుందని ఆ సందర్భాల్లో రోడ్డు గుంతలు ఏర్పడి ఉండడంతో సకాలంలో చికిత్స అందటం లేదని అలాగే గర్భి ణులు, బాలింతలకు అయితే వాహనా లలో తీసుకెళ్లలేక నానా అవాస్తలు పడుతు న్నామని వారు అన్నారు. అంతేకాకుండా గర్భి ణీలు అయితే మార్గమధ్యలోనే ప్రసవాలు జరిగి వైద్యం అందక మరణించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధి కారులు నిర్లక్ష్యం వలనే పనుల్లో జాప్యం జరుగు తోందని పలువురు స్థానికులు అను మానం వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి రోడ్డు పని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందు బాటులో ఉంచాలని కోరుచున్నారు.

# పెద్దలు సమక్షంలో ఒకటైన ప్రేమజంట

అనంతగిరి : మండలంలో గల వాలాసి గ్రామపంచాయతీ గొరై గుమ్మి గ్రామనికి చెందిన బిడ్డ సరోజిని (22)డుంబ్రిగుడా మండ లానికి చెందిన కొర్ర గ్రామం గజ్జెలి ప్రేమకుమార్ (22)లకు పెద్దల సమక్షంలో సోమవారం రాత్రి శ్రీ వరసిద్ధి సంపత్ వినాయక్ దేవాలయంలో ప్రేమజంట ఒకటయ్యారు.

## నా ఇష్ట ప్రకారమే పెళ్లి చేసుకున్నాను

**నాకు ఎవరి బలత్కారం లేదు... విలేకరులతో లత**



అనంతగిరి : నా ఇష్టప్రకారమే కోరుబారికి కొండప్పను వివాహం చేసుకున్నాని ఈవిషయంలో ఎవరి బలాత్కారం లేదు కొండప్ప నాకు బలాత్కారం చేసినట్టు సోమవారం ఆనంతగిరి లోనాతల్లి రాధిక బంధువులు, చేపట్టిన ఆందోళన నిజంకాదని ఇవిషయమై పేపర్లో వచ్చిన కథనాలు లో నిజంలేదని అది నాతల్లి తెరవెనుక నుండి డ్రామా అని లత కండించారు.గత ఐదు సంవత్సరాలు గా నాతల్లి, నాభర్త నిత్యము కొండప్ప పై నిందలవేసి వేధింపులు భరించలేక అతని దగ్గర వెళ్లి పోయానని ఇలా రోడ్డుపైవచ్చి నా పరువును తీస్తూ పత్రికలో కధనాలు వస్తుంటే ఆత్మహత్యకు కుడా వెనకడుగు వేయనని విలేకరులకు తెలిపారు.పత్రికలో వచ్చిన కధనాలలో నిజం లేదని ఈ విషయంలో కొండప్పకు ఎటువంటి సంబందం లేదని. నాయిష్టం తోనే తన దగ్గరకు వచ్చేశానని అన్నారు.

# సి.బి.సి.ఎన్.సి. ఆస్తులను కాపాడాలి

**ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ సభ్యులు**



భీమునిపట్నం: ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న కన్వె న్షన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చెస్ ఆఫ్ ది నార్తరన్ సర్కార్ కు చెందిన ఆస్తులను కాపాడాలని తగరపువలస లోని ఆ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ లోని అవనిగడ్డ నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న ఏడు జిల్లాలకు చెందిన బాప్టిస్ట్ చర్చి సంఘాలకు చెందిన పాస్టర్ లు పాల్గొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా మిషనరీల ద్వారా విద్య, వైద్యం. అతి తక్కువ వ్యయంతో పేదలకు అందుతుందన్నారు. అయితే గత కొన్నేళ్లుగా తమ సంస్థకు చెందిన సి బి ఎం పాఠశాల్లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల స్థానాలు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయని దీనిపై ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదని దీని ద్వారా పేద విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 250 సిబిఎమ్ పాఠశాలల్లో కనీసం విద్యా వాలంటీర్లనైనా నియమించాలని ప్రభు త్వాన్ని కోరారు .అలాగే సి బి సి ఎన్ సి. ఆస్తులను కాపాడాలని ఈ సందర్భంగా ప్రభు త్వాన్ని కోరారు. ఈ విషయంపై తాము ముఖ్య మంత్రిని కలవనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తగరపువలస ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ అధ్యక్షులు జాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో ట్రస్టీ రతన్ రాజు, ఎడ్యుకేషన్ సెక్ర టరీ ఎస్.కళ్యాణ్, ట్రెజరర్ కె.కన్నారావు, తది తరులు పాల్గొన్నారు.

**సామాజిక భవనంలో**

## ఉచిత వైద్యశిబిరానికి విశిష్ట స్పందన



విశాఖపట్నం : స్థానిక 23వ వార్డులో రంగిరేజు దగ్గర వున్న జివియంసి వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్యశిబిరానికి ద్రోణంరాజు శ్రీనివాస్ మరియు వార్డు అధ్యక్షుడు మసిపోగు రాజు, వార్డు వైఎస్సార్సీపీ. నాయ కులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విఎం ఆర్‌డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం స్వర్గీయ వైఎస్.రాజశేఖర రెడ్డి పేద ప్రజలకు ఇన్ అనేక పథకాలు అమలు చేశారని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, పధకం పేద వారి గుండెల్లో ఎప్పటికీ మర్చిపోలేని విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే బాటలో మన ముఖ్యమంత్రి వర్యులు, పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని ముఖ్యంగా విద్యార్థులకు ప్రతి బానొకప్పుడు సంవత్సరం 15.000/- రులు, మరియు. సొంత ఆటో రిక్షా కకిగివున్నవారుకి ప్రతి సంవత్సరం.10,000/-రులు, రాష్ట్ర ప్రభుత్వం అందించే కార్యక్రమం చేస్తుందని. అర్హులైన వారు అందరూ ఆన్‌లైన్‌లో చేసుకోవాలని అన్నారు.

# అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అల్లూరి ఇంద్రకుమార్**



రావులపాలెం: సామాజిక వంట శాలలు నిర్వహిస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అల్లూరి ఇంద్రకుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధి పొడగట్ల పల్లిలో హరేకృష్ణ మూవ్‌మెంట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వంట శాల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండర్ నిష్కంచన భక్తదాస, అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అల్లూరి ఇంద్రకుమార్ హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధులచే వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ గావించారు. అనంతరం నిష్కంచన భక్తదాన మాట్లాడుతూ మేము చేస్తున్న అక్షయపాత్ర సేవకు ఆకర్షితులై పొడగట్లపల్లి గ్రామంలో మంగిపూడి కృష్ణానంద, మంగిపూడి సీతమాంబ మెమోరియల్ ట్రస్ట్ వారు సుమారు కోటి విలువచేసే 1150 గజాల స్థలాన్ని హరేకృష్ణ మూవ్‌మెంట్ అక్షయపాత్రకు విరా ళంగా ఇవ్వడం, అలాగే అదే స్థలంలో వంట శాల నిర్మాణానికి అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అల్లూరి ఇంద్రకుమార్ ఒక కోటి 12 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. దేశంలో సుమారు అక్షయపాత్రతో 19 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మన రాష్ట్రంలో కాకినాడలో 15 వేల మందికి, విశాఖపట్నంలో 60 వేల మందికి, శ్రీకాకుళంలో 25 వేల మందికి, ఏలూరు, దెందులూరులో 10 వేల మందికి, మంగళగిరిలో 25 వేల మందికి, 56 వంటశాలలు నిర్మించి పౌష్టికాహార విలువలు కలిగిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. అలాగే అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అల్లూరి ఇంద్రకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని తయారుచేసి ఆయా ప్రాంతాలకు చేరవేయడం శ్లాఘనీయమని, ఇటువంటి సేవాల కార్యక్రమాలు రానున్న రోజుల్లో మరిన్ని చేయతలపెట్టేలా హరేకృష్ణ మూవ్‌మెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్‌కు భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవంతి ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ నాదిగర్ చిదంబరం, అడ్మిన్ జనరల్ మేనేజర్ ఎ. సత్యనారాయణ, ఈతకోట ప్లాంట్ మేనేజర్ వై.ఆర్. ప్రసాద్, జిల్లా వైసిపి రైతు విభాగ అధ్యక్షులు గొలుగూరి మునిరెడ్డి, హరేకృష్ణ సభ్యులు వైకుంతేశ్వరదాస, ప్రణంతదాస, గ్రామ కార్యదర్శి నిమ్మకాయల బ్రహ్మాజి, కోపెల్ల మల్లి, పమ్మి చంటి, గంధం పెదకాపు, గంధం అన్నవరం, తోటకూర సత్యనారాయణ, గోపిశెట్టి రామచంద్రుడు, భూపతిరాజు కృష్ణంరాజు, జాలాది సహదేవుడు, కొల్లి బాలు, పమ్మి సంపతరావు, పోలవరపు శ్రీనివాస్, అధిక సంఖ్యలో గ్రామస్తులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## అడవివరం శాఖా గ్రంధాలయంలో

# కవిసామ్రాట్ విశ్వనాథ సత్యన్నారాయణ జయంతి వేడుకలు



సింహాచలం: 72వ వార్డు పరిధి అడివివరం శాఖా గ్రంథాలయంలోతెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత కవి సామ్రాట్ శ్రీ శ్రీ విశ్వనాథ సత్యన్నారాయణ గారి 125 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.వి. యన్.రాజు ఆధ్వర్యంలో జీ.వి.యస్. ఎన్. ఆచార్యులు (రిటైర్డ్ ప్రిన్స్‌పల్) ముఖ్య అతిథిగా శ్రీశ్రీ విశ్వనాథ సత్యన్నారాయణని స్మరించు కొంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్మార్ట్ వార్డు కో ఆర్డినేటర్ విజిని గిరి బాలభాను మూర్తి అడవి వరం శాఖ గ్రంధాలయ పాఠకుల కోరిక మేరకు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచిం చిన వేయి పడగలు పుస్తకం కానుకగా ఇచ్చి బాలభాను మూర్తి మాట్లాడుతూ వేయి పడగల పుస్తకంలో రచనల నవలలు, పద్య కావ్యాలు, విమర్శలు, మొదలైన ప్రక్రి యల్లో ఆయన చేసిన రచనలు ఈ జాబితాలో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధి కె.రామకృష్ణ, ప్రసాద్ ఆచార్యులు, శాంతి, ఏడుకొండలు, ప్రసాద్, సుధీర్ పాల్గొన్నారు.

## రామ్ జెఠ్మాలానికి ఘన నివాళులు

# అర్పించిన న్యాయవాదులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు బార్ అసోసి యేషన్ న్యాయవాదులు ఇటీవల (8-9-2019) మర ణించిన ప్రముఖ న్యాయ కోవిధుడు రామ్ జెఠ్మాలానికి బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆయన చిత్ర పటా నికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగత.శివ బార్ అసోసి యేషన్ న్యాయవాదులను ఉద్దేశించి మాట్లా డుతూ రామ్ జెఠ్మాలాని అతి చిన్న వయసులోనే న్యాయవాది వృత్తిలోకి వచ్చిన ఆయన అనేకమైన జటిలమైన కేసులను వాదించిన ఆయన మరణం న్యాయ వ్యవస్థ కే తీరని లోటని తెలిపారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా సంచల నం రేపిన ఇందిరాగాంధీ హత్య కేసుతో పాటు అనేక ప్రసిద్ధి చెందిన కేసు లను వాదించారని, అలాంటి ఆయన న్యాయ వృత్తి చేపట్టిన మనలాంటి యువ న్యాయవాదులకు ఆయన ఆదర్శంగా నిలిచారని, అటువంటి ఆయన మన మధ్య లేకుండా అకాల మరణం చెందడం న్యాయవాదులకు తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయ వాదులు కె.వి.జగన్నాధ రావు,సి.పుల్లయ్య, రాజాల చిట్టిబాబు, బి.నరసింహం, బార్ కల్చరల్ కార్యదర్శి బి.మధుబాబు, ఆకాశపు మల్లేశ్వర రావు, ఆకుల హరిబాబు, రాంబాబు, సూరి బాబు, నాగేంద్ర మరియు లేడి రిప్రజెంటేటివ్ ఎ.దేవి తదితరులు పాల్గొన్నారు.

## అవంతీలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

# పరిశోధన-అభివృద్ధిశాల ప్రారంభోత్సవం



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజి నీరింగ్ కళాశాల లో సామాజిక అవసరాలకు అనుగుణంగా మరియు సాంకేతిక విప్లవం లో పోటితత్వాన్ని శాస్త్రీయ పరిశోదన దృక్పదాన్ని విద్యార్థులలో మరియు అధ్యాపకులలో పెంపొదించి శాస్త్ర సాంకేతికతను సామాజిక ప్రజల సుఖజీవనానికి అనుగుణంగా పరిశోధ నలు నిర్వహించుటకు కళాశాల మేనేజ్మెంట్ డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం పరిశోధన-అభివృద్ధి శాలను స్కీమాక్స్ టెక్ సి ఇ ఓ రవి ఈశ్వరపు, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఐ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎస్.వి. గణేష్ లు ప్రారంభించారు. అధ్యాపకులు మరియు విద్యా ర్థులు 24 గంటలలో ఏ సమయం లో నైనా వారి యొక్క పరిసోదనలకు ఈ ప్రయోగశాలను వినియోగించుకొనుటకు వీలు గా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని కళాశాల మేనేజ్మెంట్ తెలియజేసింది.

ఈ కార్యక్రమంలో అవంతీ విద్యాసంస్థ ల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం. ప్రియాంక, డైరెక్టర్ లు డాక్టర్ ఎ.చంద్ర శేఖర్,ఎస్.రాఘవరావు తది తరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపోలవరంలో ఉచిత పశువైద్య శిబిరం



రావులపాలెం : మండల పరిధి లక్ష్మీపోలవరం గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భముగా పశువైద్యులు మోటూరి రామారావు 150 పశు వులకు గాలి కుంటు వ్యాధి దరి చేరకుండా నివా రణా టీకాలను వేసి, వర్షా కాలంలో పశువుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లను గూర్చి వివరించారు.

ఈ కార్య క్రమంలో గోపాలమిత్ర షేక్ బాబ్జి, కప్పల నాగేశ్వరరావు, పులుగుర్త రామారావు, దంగేటి మాణిక్యం, కొప్పినీడి సత్తిపండు, రైతులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో అతిథి ఉపన్యాసం




గండేపల్లి: తూర్పు గోదావరి జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఎం.బి.ఏ విద్యార్థులకు అతిధి ఉపన్యాస (గెస్ట్ లెక్చర్)కార్యక్రమం నిర్వహించినట్లు డైరెక్టర్ డా.ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ విధ్యలో నూతన విధానాన్ని ఎప్పటికప్పుడు తెలుసు కోవాలనీ అందుకోసం అనుభవజ్ఞులైన వివిధ రంగాలకు చెందిన వారిచే శిక్షణా కార్యక్రమాలుసదస్సులు గెస్ట్ లెక్చర్స్ ఏర్పాటుచేసి తమ విద్యార్థులకు అందించడం జరుగుతుందని డా. సుగుణారెడ్డి అన్నారు.ఈకార్యక్రమంలో శిక్షణ ఇవ్వడానికి శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపురం నందు ఫైనాన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న సి.హెచ్.కృష్ణుడు పాల్గొని ప్రస్తుత మేనేజ్‌మెంట్ విద్య పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని,వాటిని ఒడిసి పట్టుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలను తెలుకోవాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న వార్తావిశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు. అలాగే మేనేజ్‌మెంట్ విద్యలో ఫైనాన్స్ విభాగంలో ముఖ్య అంశాలైన క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీస్, మ్యూచువల్ ఫండ్స్,ఫాక్టరింగ్,వెంచర్ క్యాపిటల్, ఇన్వెస్ట్‌మెంట్ తదితర పద్ధతులు గురించి వివరించారు. ఈ అంశాలపై అవగాహన పెంచుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.ఆస్థాశర్మ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు సమయపాలన అత్యవసరం అని ఎంచుకొన్న రంగంలో నిరంతర కృషితో అత్యున్నత స్థాయికి చేరుకోనే వరకు పట్టు విడవకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ జాతీయ సాఫ్ట్ బాల్‌లో ఏపీకి ద్వితీయ స్థానం



కాకినాడ: సౌత్ జోన్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళా జట్టు ద్వితీయస్థానం కైవసం చేసుకుంది. ఈనెల 8నుండి10 గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన పోటీలలో తెలంగాణా,ఆంధ్ర, గోవా,కర్ణాటక, తమిళ నాడు,కేరళ రాష్ట్రాల జట్లు పాల్గొన్న ఈ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో కేరళజట్టుపై 7-5 రన్స్ తేడాతో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో నిలిచింది.ఏపీ జట్టుకు తూర్పుగోదావరిజిల్లా కాకినాడ రూరల్ కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారిణి పి.సింధూజా,పూర్వ విద్యార్థిని వనుం చందన ఈ పోటీలలో విశేష ప్రతిభ కనపరిచారని జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బివివిఎస్‌వి. ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పలువురు అభినందనలు తెలిపారు.

# 2వ రోజు జీజీహెచ్ పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన




కాకినాడ : 3నెలల జీతాలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జీజీహెచ్ పారిశుద్ధ్య కార్మికులు 2వ రోజు ఆసుపత్రి మాతా శిశు విభాగం వద్ద మంగళవారం విరామ సమయంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భం గా సిఐటియునగర అధ్యక్షుడు పలివెల వీర బాబు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రధాయనిగా సేవలందిస్తున్న జీజీహెచ్‌కు ప్రతిరోజు 2వేల నుండి 3వేలకుపైగా అవుట్ పేషెంట్లు, వచ్చిపోయే ఈ ఆసుపత్రికి పారిశుద్ధ్య విభాగమే కీలక మన్నారు.అటువంటి కార్మికులకు 3నెలల బకాయి జీతాలు నేటికీ విడుదల కాలేదన్నారు.దీంతో కార్మికులు నరక యాతన పడుతున్నామన్నారు. ఏ నెల సక్రమంగా,సకాలంలో జీతాలు ఇవ్వలేదన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ దీనిపై జోక్యం చేసుకొని తక్షణం బకాయి జీతాలు ఇవ్వాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు సిహెచ్ విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనం రూ.18వేలు వేతనం అమలు చేయాలన్నారు.అలాగే కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయాలన్నారు.తమ న్యాయమైన డిమాండ్‌లపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బకాయి జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయానలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వి.ఆదిలక్ష్మి,పి.రామలక్ష్మి, వి.లక్ష్మి, ఆర్.రమేష్, జె.శేషు,వివిఎన్ కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### దీర్ఘకాలిక వ్యాధుల నివారణపై
# రోటరీ ప్రత్యేక దృష్టి

కాకినాడ: అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో నాన్ కమ్యునిటీ డిసీస్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణకు రోటరీ క్లబ్‌లన్ని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా పిడిజి విష్ణు మాంధే అన్నారు. విజయవాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పాజిటీవ్ హెల్త్ ప్రివెన్షన్ ఆఫ్ ఎన్.సి.డి.పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించగా ఇందులో క్రిష్ణాజిల్లానుండి శ్రీకాకుళం జిల్లావరకు వున్న అన్ని రోటరీ క్లబ్‌లు పాల్గొన్నాయి. సదస్సులో అత్యధిక సభ్యులు పాల్గొన్న క్లబ్‌కు అందజేసే ప్రధమ బహుమతిని కాకినాడ రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డా. సతీష్ బృందానికి పి.డి.జి.లు విష్ణు మాంధే, డా. జి.వి. మోహన్ ప్రసాద్, డా. ఎస్.వి.ఎన్.రావుతోపాటు రోటరీ గవర్నర్ ఎమ్. వీరభద్రారెడ్డి (బాబి) అందజేసారు.

డా. సతీష్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే వ్యాధినిరోధక అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని చెప్పారు. నాన్ కమ్యునికబుల్ డిసీస్ (ఎన్.సి.డి) నియంత్రణకు తమ క్లబ్ ప్రత్యేకంగా కృషిచేస్తోందని చెప్పారు. ఎన్.సి.డి.ఎలో రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, కిడ్నీవ్యాధులు గుండెపోటు, పక్షవాతంవంటి వ్యాధులు పై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమానికి రోటరీ కృషిచేస్తోందని చెప్పారు. క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్‌వ్యాధిపై ప్రత్యేక అవగాహనాకార్యక్రమం తోపాటు స్క్రీనింగ్ క్యాంప్‌కూడా నిర్వహి ంచేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రోటరీ హెల్త్ కేర్ సెంటర్‌లో నిరంతరం వ్యాధి పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అదేవి ధంగా బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని సకాలంలో అందజేస్తు ప్రమాదంలో వున్న రోగులకు ప్రాణదానం చేస్తున్నామని వివరించారు. విజయవాడ రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహనా సదస్సుద్వారా తాము అనేక విషయాలను గుర్తించడం జరిగిందని వాటి అమలుకు రోటరీ డి.జి. మరియు పి.డి.జి.ల సూచనలతో నిర్వహించేందుకు కృషిచేస్తామ న్నారు. క్లబ్ కార్యదర్శి అజయ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సమాజానికి అవసరమైన సదస్సులో పాల్గొనడానికి తమ క్లబ్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొనడంపట్ల ధన్యవాదాలు తెలుపుతూ మొదటి బహుమతిని అందుకోవడం సభ్యులలో కొత్త సేవా ఉత్సాహాన్ని కలుగజేసిందని చెప్పారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్.వి.ఎస్. రావు మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సేవా రంగంలో ప్రత్యేక స్థానాన్ని కైవశం చేసుకోవడమేకాక నిరంతరం సేవాకార్యక్రమాల నిర్వహణకు క్లబ్ సభ్యుల భాగస్వామ్యంతో నిర్వహించడం గొప్పవిషయమేనని ఆయన కొనియాడారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ బాబి మాట్లాడుతూ డిస్ట్రిక్ట్‌లో వున్న అన్నిరోటరీ క్లబ్‌లు రోగనిరోధక అవగాహన కార్యక్రమాలతోపాటు వైద్య శిభిరాలనుకూడా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు.

కార్యక్రమంలో కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డితోపాటు అవాలమూర్తి సత్తి రవిరెడ్డి, వై. శ్రీనివాసరావు, లంకా సాయిబాబు, నానితోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ఇళ్ల సర్వే నివేదికను త్వరితగతిన పూర్తి చేయాలి



గొలుగొండ: వాలంటీర్లకు అప్పగించిన ఇళ్ల సర్వే నివేదిక త్వరితగతిన పూర్తి చేయాలని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎఏఎల్‌పురంలో ఉన్న వాలంటీర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నియమించిన వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలన్నారు. అలాగే ప్రతీ ప్రభుత్వ పథకం వాలంటీర్లు ద్వారా ప్రజలకు అందాలని, దీని కోసం బాధ్యతగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుల్లిప్రసాద్‌తో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాక్షస పాలన సాగించింది

**వైసీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్‌వెస్లీ**



విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు నెలల పాలనపై ప్రజల్లో వస్తునన స్పందన చూసి టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని వైసీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్‌వెస్లీ అన్నారు. మంగళవారం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాధారణ పూర్తిగా కోల్పోయామనే భావన తెలగుదేశం పార్టీనీ మరింత ఆందోళనకు గురి చేస్తోందని ఎద్దేవా చేశారు. జగన్ పాలన రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు దిగజారుడు ఆరోపణలు మానుకుని, సంక్షేమ పాలనలో నిర్ణయాత్మక పాత్ర పోషించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి, పేర్ల విజయ్‌చంద్ర, బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 13 వార్డు లో కేవీపీయస్ ఆధ్వర్యంలో "ఉచిత ట్యూషన్ సెంటర్"

విశాఖపట్నం: 13 వ వార్డు రాజేంద్రనగర్ లో కేవీపీయస్ ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ పేరుమీద "ఉచిత ట్యూషన్ సెంటర్" ప్రారంభించబడింది. పేద ప్రజానీకం నివాసముంటున్న ప్రభుత్వ స్కీం ఇళ్ళు, స్లమ్ ఏరియాలలో పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించడంతో పాటు వారికి చిన్నతనం నుండే ఉన్నత విలువలు, సమాజం పట్ల బాధ్యతను తెలియచెప్పాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే నగరంలో అనేక ప్రాంతాలలో ఈ ట్యూషన్ సెంటర్లు ప్రారంభింపబడి విజయ వంతంగా నడుస్తున్నాయి. ఈ నేపధ్యంలో రాజేంద్రనగర్ లో సోమవారం ప్రారంభింపబడిన ట్యూషన్ సెంటర్ కి పెద్దసంఖ్యలో పిల్లలు హాజరైనారు. ఈ సందర్భంగా కేవీపీయస్ నగర కార్యదర్శి ఆర్.పి. రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన పేద ప్రజానీకం ముఖ్యంగా దళితులు, ఆడపిల్లలు విద్యకు దూరమవు తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరానికి తగినట్లు ఉపాధ్యాయులను రిక్రూట్ చేయడంలోను, పాఠశాలల్లో సరైన వసతులు కల్పించడంలోనూ, సరిపడినంత బడ్జెట్ కేటాయింపులు చేయడంలోనూ ప్రభుత్వాలు కావాలనే నిర్లక్ష్యం వహిస్తున్నాయని, తలకుమించి భారమైనప్పటికీ, అప్పులు చేసి ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లోనే చదివించుకునే పరిస్థితులు కల్పిస్తున్నాయని అన్నారు. వేలకువేలు ఫీజులు కట్టించుకుంటున్న ప్రైవేట్ స్కూల్స్ మార్కులకోసం పోటీపడు తున్నాయి తప్ప పిల్లలకు సరైన విద్యనందిం చడంలో శ్రద్ధ చూపటంలేదని అన్నారు. పిల్లలందరికీ చిన్నతనం నుండే అన్ని అంశాలలో సరైన శిక్షణనిస్తే దేశం గర్వపడే స్థాయికి ఎదుగుతారని, ఇందుకోసం కేవీపీయస్ గా కూడా దళితపేటలలో ఇటువంటి ట్యూషన్ సెంటర్లు ద్వారా ప్రజలకు సహాయపడు తున్నామని, ఈ ప్రయత్నానికి అందరూ సహకరించాలని కోరారు. అక్కయ్యపాలెం జోన్ ఆటో వర్కర్స్ యూని యన్ ప్రధాన కార్యదర్శి ఉలవల బాబ్జీ, ఐద్వా నగర సహాయ కార్యదర్శి ఆర్.యన్. మాధవి మాట్లాడుతూ గతంలో కుటుంబాలలో మహిళలు పిల్లల కోసం, వారి విద్య, సంరక్షణ కోసం సమయం కేటాయించగలిగేవారని, కానీ అధిక ధరలు, పెరుగుతున్న భారాల వల్ల నేడు భార్యాభర్తలు ఇద్దరూ కష్టపడితే గానీ కుటుంబాలు గడవని పరిస్థితులు నెలకొన్నా యని, ఆర్థిక సమస్యలనుండి బయట పడటానికే వారు శ్రమిస్తున్నారు తప్ప పిల్లలతో గడిపే అవకాశంలేకుండా పోయిందని అన్నారు. కనుకనే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని పిల్లలకు ట్యూషన్ సెంటర్స్ ద్వారా విద్యనందించి ఆకుటుంబాలకు ఆసరాగా నిలవాలని భావిస్తున్నామని, రాబోయే కాలంలో మరిన్ని సెంటర్లు నడపడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం శ్రీ కనకమహాలక్ష్మి ఆటో సంక్షేమ సంఘం తరపున ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉలవల బాబ్జీ, జామి సాంబ మూర్తి పిల్లలకు ఉచితంగా పలకా-బలపాలు, నోట్ పుస్తకాలు, చాక్లెట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన సంఘం అధ్యక్షులు శొండి కిరణ్, ట్యూషన్ సెంటర్ టీచర్ బీ. మనీషా, సిఐటియూ సీనియర్ నాయకులు కే.స్వతంత్ర కుమార్, సిఐటీయూ అక్కయ్యపాలెం జోన్ ప్రధాన కార్యదర్శి యం. ప్రదీప్ కుమార్, సీఐటియూ జోన్ కోశాధికారి యన్. ప్రకాశరావు, లక్ష్మీపతి, ఐద్వా సీనియర్ నాయకురాలు యం. జయశ్రీ, సత్యవతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 12న పి.ఆర్. గరల్స్ హైస్కూల్‌లో డెంటల్ క్యాంప్



కాకినాడ: రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా స్థానిక బాలజీచెరువు సమీపాన ఉన్న పి.ఆర్. బాలికోన్నత పాఠశాలలో ఈనెల 12న మద్యాహ్నం 3 గం॥ నుండి 5 గం॥ వరకు ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు బాలికలందరికి శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా పంపిణీచేస్తున్నట్లు పేర్కొన్నారు.

# డా.మానికి రెడ్డికి ఆత్మీయ పురస్కారం




కాకినాడ : మానికి రెడ్డి సత్యనారాయణ ఫౌండేషన్ సేవలు ఎనలేనివని ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి జీవించాలని ఆదికవినన్నయ విశ్వవిద్యాలయం ఉపకు లపతి డా.సురేష్ వర్మ అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఎమెట్యూర్ రిప్పింగ్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో 13 జిల్లాల క్రీడాకారులకు కాకినాడ ఎంఎస్ఎన్ ఆదికవి నన్నయవిశ్వవిద్యాలయం పీజీ సెంటర్‌లో పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉపకులపతి డా.పి.సురేష్ వర్మ ,గౌరవ అతిధిగా ప్రొ.డా.టేకి ఎస్ పాల్గొన్నారు.ఈ పోటీలకు మానికిరెడ్డి హెల్త్ ఫౌడేషన్ ద్వారా ప్రధమ చికిత్స శిభిరం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సురేష్ వర్మ మాట్లాడుతూ మానికి రెడ్డి సత్యనారాయణ తమ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవాపధకం సలహామండలి సభ్యునిగా పనిచేసారని,మంచి సేవాదృక్పదం కలిగి,సేవే పరమావధిగా జీవించే వ్యక్తి మాకిని రెడ్డి సత్యనారయణఅని ఆయన సేవలు కొనియాడారు.జీవితంలో మరిన్ని సేవాకార్యక్రమాలు అందించాలన్నారు. అనంతరం ఉపకులపతి డా.సురేష్ వర్మ, ప్రొ.ఎస్‌టేకిగోవిందరాజులు,పద్మనాభం,కొండలం ావు తదితరులు పాల్గొన్న ఈసమావేశంలో డా.మానికి రెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ అండ్ వ్యవస్థాపకులు, మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు మానికి రెడ్డి సత్యనారాయణకు ఆత్మీయ పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు.

# చేతుల శుభ్రతపై అవగాహన



గొలుగొండ: పౌష్టికాహారం, ఇంటింటి వ్యవహారం వారోత్స వాల్లో భాగంగా మంగళవారం గొలుగొండ పంచాయతీ శివారు గ్రామం శ్రీరాంపురం అంగన్వాడి కేంద్రంలో గొలుగొండ సెక్టార్ భాస్కరరమణి, కేడిపేట సెక్టార్ సూపర్‌వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భిణీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం భోజనానికి ముందు చేతులు ఏ విధంగా కడుక్కోవాలని అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# గురజాడ దేశభక్తి గీతాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి




నర్సీపట్నం: గురజాడ దేశభక్తి గీతాన్ని, సాహిత్యాన్ని విస్తృతంగా విద్యార్థుల్లోకి, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంగళవారం సిఐటియు కార్యాలయంలో ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించిందని నర్సీపట్నం డివిజన్ ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు కెవి.సూర్యప్రభ, ఎల్.గౌరి తెలిపారు. దేశమంటే మట్టి కాదని దేశమంటే మనుషులని నూరేళ్ల క్రితమే గురజాడ అప్పారావు చెప్పారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిట్టియ్య కొనియాడారు. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వయం సంవృద్ధి, స్వావలంభనే మార్గమని చెప్పిన గొప్ప వ్యక్తి గురజాడ అప్పారావే అన్నారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రశ్న అభివృద్ధికి మూలమని అనే ఆయుధమన్నారు. అంతిమంగా ప్రశ్నే విజయం సాధిస్తుందన్నారు. ఈ పోరాటంలో ప్రశ్నకు గురజాడ స్ఫూర్తి దాయకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, శ్రీనివాస్, సిఐటియు నాయకులు ఎ.రాజు, రైతు సంఘం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఐద్వా నాయకులు ఎల్.గౌరి, మిడ్డేమిల్ నాయకులు ప్రసన్న తదితరులు మాట్లాడారు. సెప్టెంబర్ 21న అన్ని పాఠశాలల్లో దేశభక్తి గీతం ఆలపించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

# లారీని డీకొన్న కారు



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి అల్లుపేట సమీపంలో ఆగి ఉన్న లారీ ని కారు డీ కొనడంతో ప్రమాదం జరిగింది. విజయనగరం నుండి వస్తున్న కారు లారీ డీ కొనడం తో ఒకరి మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నాది ఆస్పత్రికి తరలించారు.

# నాణ్యమైన బియ్యంపై సంతృప్తి

## పౌరసరఫరాల కమిషనర్ కోన శశిధర్



శ్రీకాకుళం: నాణ్యమైన బియ్యం పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ కోన శశిధర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన నాణ్యమైన బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించుటకు మంగళవారం విచ్చేసిన కమీషనర్ సీతంపేట గిరిజన ప్రాంతంతోపాటు బూర్జ మండలంలో పలు గ్రామాలను పరిశీలించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నాణ్యమైన బియ్యం పంపిణీపై పలు వివరాలు వెల్లడించారు. నాణ్యమైన బియ్యం పంపిణీపై ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పలాసలో నాణ్యమైన బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. శ్రీకాకుళం వంటి వసతులు తక్కువగా ఉన్న జిల్లాలో మొదటి రోజున 92 శాతం పంపిణీ పూర్తి చేసారని ఆయన ప్రశంసించారు. సీతంపేట గిరిజన ప్రాంతంలో వర్షాలు కురవడం తదితర కారణాల వలన రెండవ రోజున మిగిలిన బియ్యాన్ని పంపిణీ చేసి రెండు రోజుల్లో శత శాతం పంపిణీని జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని అన్నారు. జిల్లా యంత్రాంగం చక్కటి ప్రణాళికతో కష్టసాధ్యమైన పనిని సులభంగా దిగ్విజయంగా పూర్తి చేసిందని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం జరిగిన తీరును పరిశీలంచామని కమీషనర్ చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో కొండలపైన ఉన్న గ్రామాలను సైతం సందర్శించామని గిరిజన ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూసామని అన్నారు. గతంలో అందుకున్న బియ్యం, ఇప్పుడు పంపిణీ చేసిన బియ్యం మధ్య తేడాలను ప్రజలు స్వయంగా చూపించారని ఆయన చెప్పారు. బియ్యం నాణ్యతపై పలువురు చేసిన ఆరోపణలు వాస్తవం కాదని కమీషనర్ పేర్కొన్నారు. తినగలిగే బియ్యం పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో మంచి సేవలు అందించడం, ప్రజల వద్దకే సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని కమీషనర్ చెప్పారు. బయోమెట్రిక్ వంటి సమస్యలు ఉంటే వాలంటీరుకే ప్రస్తుతానికి గుర్తింపు అధికారాన్ని ఇచ్చామని అన్నారు. బియ్యాన్ని రీసైక్లింగు చేయరాదనేది కేంద్ర ప్రభుత్వ నిబంధన ఉందని అన్నారు. వసతి గృహాలకు, మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన బియ్యం పంపిణీ ప్రారంభించామని అన్నారు.

### నేను తిన్నాను ... నాకు నచ్చింది ...

సీతంపేట మండలం బొంది గ్రామంలో నాణ్యమైన బియ్యంతో చేసిన అన్నాన్ని స్వయంగా తిన్నానని, నాకు నచ్చిందని కమీషనర్ శశిధర్ తెలిపారు.

మీడియా ప్రతినిధుల సమావేశంలో పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ఏ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, సహాయ కలెక్టర్ ఏ.భార్గవ తేజ, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఏ.కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హతగల ప్రతి పేదవానికీ ప్రభుత్వ పథకాలు అందాలి

- చిత్తశుద్ధితో పనిచేయండి, మీకు అండదండగా ప్రభుత్వం ఉంటుంది
- చోడవరంలో నియోజకవర్గ గ్రామ వాలంటీర్ల ప్రత్యేక సమావేశం
- రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



చోడవరం : రాష్ట్రంలో అర్హత గల ప్రతి పేదవానికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందేలా ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉండి గ్రామ వాలెంటీర్లు పనిచేయాలని, చిత్త శుద్ధితో పనిచేసిన ప్రతి ఒక్కరికీ అండదండగా ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చోడవరంలోని మాధవ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని గ్రామ వాలెంటీర్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షులు శరగడం చిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలెంటీర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ దేశంలోనే గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేని విధంగా కేవలం ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. వాలెంటీర్లు ప్రైవేటు ఉద్యోగం కాదని ప్రభుత్వ ఉద్యోగమని, సమాజంలో 5 వేలు వేతనం తీసుకుంటూ సమాజ సేవ చేస్తున్నట్టుగా భావించి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవికుమార్, ఎంపీడీవో దుర్గా శ్యామ్ సుందర్, వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మారిశెట్టి శ్రీకాంత్,మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లాడ భవానీ, బొగ్గు శ్యామల, ఓరుగంటి నెహ్రూ, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, శరగడం నాగేశ్వరరావు, గూనూరు ప్రభాకర్, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన గ్రామ వాలెంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణ వైద్యుల వైద్య విజ్ఞాన సదస్సు



విశాఖపట్నం: ఆరిలోవ హెల్త్ సిటీ యూనిక్ హాస్పిటల్ నందు జిల్లా గ్రామీణ వైద్యుల వైద్య విజ్ఞాన సదస్సు జరిగినది. అత్యవసర సమయాల్లో ఎముకలు, నరాలు. తదితర వ్యాధులపై ప్రాథమిక వైద్య అవగాహన పెంపొందించుటకు ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ న్యూరో వైద్యులు మరియు డాక్టర్ ఉదయ్ కుమార్. ఎముకల వైద్య నిపుణులు ఆసుపత్రి సూపర్డెంట్ జై రామ్ విచ్చేసి వైద్యులకు విజ్ఞానం అందించారు. డాక్టర్ సునీల్, న్యూరో వైద్యులు మాట్లాడుతూ - సాధారణంగా దెబ్బలు తగిలి, లేదా తలపై గాయాలు తగిలి వచ్చిన వారికి ప్రథమ చికిత్స మాత్రమే చేసి వారు వాంతులు చేసుకుంటున్నారా లేదా పరిశీలించాలని, అలాంటి వారిని అబ్జర్వేషన్లో ఉంచాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో ఆస్పత్రికి తీసుకెళ్లాలని సకాలంలో సరైన వైద్యం అందిస్తే వారు బ్రతికే అవకాశం ఉందని వైద్య విజ్ఞాన తరగతులు తెలియజేశారు. సుమారు 150 మంది గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

ఈ సదస్సుకు ఫెడరేషన్ అదనపు కార్యదర్శి జంగం జోషి విచ్చేశారు. వారు మాట్లాడుతూ - ప్రభుత్వ సూచనల మేరకు ఆర్ఎంపీ వైద్యం చేసిన వారు పేరుకు ముందు గాని, వెనుక గాని డాక్టర్లని పెట్టొద్దని, ప్రాథమిక వైద్యం చేసి తదుపరి దగ్గరలోని ఆసుపత్రికి రోగిని పంపించాలని కోరారు, త్వరలోనే ప్రభుత్వము గ్రామీణ వైద్యుల పట్ల ఒక మంచి నిర్ణయం తీసుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జోనల్ కార్యదర్శి ఐ. గోపాలరావు, గద్దె చిరంజీవి, గౌరీ నాయుడు, జిల్లా కార్యదర్శి కనకారావు, స్థానిక సిటీ నాయకులు లింగరాజు, గణేష్ , కె ఎం రావు, అను, గంగా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## కేన్యారియా కరాటేపోటీల ట్రోఫీ ఆవిష్కరణ



గాజువాక: ఈ నెల 14, 15వ తేదీలలో గాజువాక రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంనందు జరగబోవు 10వ రాష్ట్ర కేన్యారియో కరాటే పోటీల ట్రోఫీని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కరాటే పోటీలను గాజువాకలో గత 15సం.లుగా జాతీయస్థాయి, దక్షిణ భారతదేశపు పోటీలు, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి గాజువాకను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళాలని అభిలాషించారు. ఈ పోటీలకు తగిన సహకారాన్ని అందిస్తానని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు 1270మంది బాల,బాలికలు పోటీలలో పాల్గొంటారని, ఈ పోటీలు రెండురోజులు పాటు జరగనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, నిర్వాహకులు ఓలేటి నూకరాజు, గిరిజాలరాజు, మొంగు నాయుడు, బత్స వాసు, పెంటకోట పైడిరాజు, పాల అప్పలరెడ్డి, రెడ్డి జగన్నాధం, సుమన్, మోది నాయుడు, లక్ష్మీపతి, దనంజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దర్శనం సర్వపాపహరణం

### దుర్గా గణపతిని దర్శించుకున్న చొక్కాకుల



సీతమ్మ పేట : గణపతి నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక 13వ వార్డు సీతమ్మపేటలో గల గుర్గాగణపతి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు వైస్సార్సీపీ వార్డు అద్యక్షుడు సారిపల్లి గోవింద్ ఆహ్వానం మేరకు మంగళవారం వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావుకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దుర్గా గణపతి అలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, పట్టువస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదములు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు .

## బ్యాండ్మింటన్ పోటీలలో ఉక్కు ఉద్యోగులకు పతకాలు

### అభినందించిన యాజమాన్యం



గాజువాక: ఇటీవల పోలాండ్‌లో జరిగిన యోనక్స్ బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఇద్దరు ఉద్యోగులు రజత, కాంస్య పథకాలను దక్కించుకున్నారు. (చైన్నైకు చెందిన భాగస్వామి సుజాన్‌తో) సెంట్రల్ స్పోర్ట్స్ డిపార్ట్‌మెంటులో సీనియర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.ప్రభునాయక్‌నాయుడు 50ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పథకాన్ని సొంతం చేసుకోగా, స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ పోర్‌మెన్ గా విధులు నిర్వహిస్తున్న బి.వి.ఎస్కే లింగేశ్వరరావులు 50ప్లస్ సింగిల్స్‌లో కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నారు. మంగళవారం విశాఖ ఉక్కుకర్మాగారంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఉక్కు సి.యం.డి పి.కెరథ్, డైరెక్టర్ కె.సి.దాస్‌లు అభినందనందించారు. ఈ సంధర్బంగా ఉక్కు సి.యం.డి రథ్ మాట్లాడుతూ ఈ పతకాల ద్వారా ప్రపంచస్థాయిలో కీర్తి, పేరును తీసుకోచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉద్యోగుల పతకాలతో భారత్ ఏడు పతకాలను సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్‌నాయకులు అయోధ్యరాం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ తెరిపించండి

### టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖ సిటీ : వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో గత 26 రోజులుగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వాసుపల్లి అన్నా కాంటీన్‌కు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఏం.ఎల్.సి.లు శ్రీదువ్వారపు రామా రావు, జగదీశ్వర రావు, ఎమ్మెల్యేలు బండారు సత్యన్నారాయణ, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణు కుమార్ , గీతం సంస్థ అధినేత శ్రీభరత్, నజీర్ , పట్టాభి, అప్పల రాజు, పాండు మరియు టీడీపి కుటుంబ సభ్యులు వచ్చి అన్నా క్యాంటీన్ ప్రోగ్రాంను మెచ్చి ప్రశంసలు కురిపించారు.

మంగళవారం మధ్యాహ్నం 21వ వార్డు మహారాణిపేట, సాలిపేట ఏరియాలో కింగ్ జార్జ్ హాస్పిటల్ పక్కన ఉన్న అన్నా క్యాంటీన్ నందు రూ.5/- లకే సుమారుగా 540 మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఇది 26వ రోజు కొనసాగించిటం జరిగింది. నూతన ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం ఆగస్టు నెల ఒకటవ తేది నుండి అన్నా క్యాంటీన్‌లో భోజనాలు నిలిపివేశారు. తక్షణమే అన్నా క్యాంటీన్లు తెరిచి పేదవారి కడుపుకోత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

మరల అన్నా క్యాంటీన్ తెరిచేంత్వరకు తన సొంత నిధులతో ప్రతీ పేదవాని ఆకలి తీర్చేందుకు రూ.5/- లకే మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తానని మరియు రోజు రోజుకి తినేవారి సంఖ్య పెరిగిన కొద్దీ వారిని చూసి ఎంతో సంతోషంగా ఉందని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు, పేదల పాలిట పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్, ఆళ్ల శ్రీనివాసరావు తెలియజేసారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com